క్లుప్తంగా

సీజనల్ వ్యాధులతో అప్రమత్తం

తలకొండపల్లి: సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటేశ్ అన్నారు. సోమవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ అఖిల్, అనిల్ నేతృత్వంలో హైదరాబాద్ కామినేని ఆస్పత్రి, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 189 మందికి పలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, కో ఆప్షన్ మండల మాజీ సభ్యులు ఇమ్రాన్, మాజీ ఉప సర్పంచ్ మణికంఠ, జలందర్‌రెడ్డి, యాదయ్య, ఎల మందారెడ్డి, అరవింద్, జగదీశ్వర్, శేఖర్ గౌడ్, జైపాల్‌రెడ్డి, ప్రమోదు, తిరుపతి గౌడ్, వైద్యాధికారుల బృందం తదితరులు పాల్గొన్నారు.

భగీరథ నీరు లీకేజ్ కానివ్వం



మంతన్‌గౌరెల్లిలో భగీరథ ఎయిర్‌వాల్వ్‌ను పరిశీలిస్తున్న ఈఈ తదితరులు

యాచారం: ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా కృషి చేస్తానని మిషన్ భగీరథ ఈఈ నర్సింహులు గౌడ్ అన్నారు. సోమవారం మండల పరిధి యాచారం, మాల్, మంతన్‌గౌరెల్లి, నల్లవెల్లి, కేసీతండా తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. భగీరథ నీరు వస్తున్నాయా, లేవా అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పైపు లైన్ల లీకేజీలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లీకేజీ అయినట్లయితే.. నీరు కలుషితం అవుతుందని, లీకేజీ, నీటి వృథాపై దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డీఈ వినయ్ కుమార్, ఏఈ ప్రణయ్‌కుమార్‌లు ఉన్నారు.

'కేశవరెడ్డి' సేవలు మరువలేనివి

కడ్తాల్: ప్రభుత్వ ఉద్యోగిగా, సింగిల్‌విండో డైరెక్టర్‌గా దివంగత గూడూరు కేశవరెడ్డి అందించిన సేవలు మరువలేనివని సీడబ్ల్యూసీ సభ్యుడు చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాలులో గూడూరు ద్వాదశదినకర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి చల్లా, కసిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, నాయకులు బీక్యానాయక్, బీచ్యానాయక్, లక్ష్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జహంగీర్‌అలీ, వెంకటేశ్, రవీందర్‌రెడ్డి, జయేందర్ రెడ్డి, మల్లారెడ్డి, రాజారెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరిలో సేవాగుణం ఉండాలి

పర్యావరణ అవార్డు గ్రహీత రామకృష్ణారావు



ఆలయ నిర్మాణానికి విరాళం అందిస్తున్న దాత జైపాల్‌రెడ్డి కుటుంబసభ్యులు

చేవెళ్ల: సామాజిక సేవ చేయాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉండాలని పర్యావరణ వేత్త పి.రామకృష్ణారావు అన్నారు. సోమవారం జూకన్నగారి జైపాల్‌రెడ్డి, పావని దంపతులు తమ కుమారుడు గీత్ శ్రీనందన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా చేవెళ్లలోని 4 అంగన్‌వాడీ కేంద్రాలకు బీరువాలను అందజేశారు. అనంతరం స్థానికంగా నిర్మిస్తున్న మల్లన్నగుడికి 50వేల రూపాయలను విరాళంగా కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు దాత జైపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.

రైతు బజారుల్లో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/ వనస్థలిపురం రైతుబజారుల్లో కూరగాయల ధరలు. (కిలో... రూపాయల్లో) టమాట రూ. 31, వంకాయ రూ. 35, బెండ రూ. 45, పచ్చిమిర్చి రూ. 18–28, కాకర రూ. 52, బీర రూ. 50, క్యాబేజి రూ. 17, ఫ్రెంచి బీన్స్ రూ. 65, క్యారెట్ రూ. 50, దొండ రూ. 35–45, చిక్కుడు రూ. 80, గోకర రూ. 40, బీట్‌రూట్ రూ. 28, క్యాప్సికం రూ. 70, ఆలు రూ. 37, దోస రూ. 18, సొర రూ. 19, పొట్ల రూ. 18, ఉల్లిగడ్డ రూ. 35, చామగడ్డ రూ. 37. ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమల్లో ఉంటాయి.

గణపతి మహరాజ్‌కీ జై

విశేష పూజలందుకున్న లంబోదరులు

- వేడుకగా నిమజ్జనాలు
- లడ్డూ వేలంలో ఉత్సాహంగా పాల్గొన్న భక్తులు
- రూ.లక్షలు వెచ్చించి సొంతం చేసుకున్న భక్తజనం



హుడాకాంప్లెక్స్: లడ్డూను సాయినాథ్‌కు అందజేస్తున్న సినీ దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి తదితరులు



మీర్‌పేట: గణనాథుడి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ రాజేందర్‌రెడ్డి, సభ్యులు

తుక్కుగూడ: చవితి ఉత్సవాల సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం పదో రోజు సందర్భంగా గణనాథుల నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల వద్ద స్వామివారి లడ్డూ, కలశం, వస్త్రాలు తదితర సామగ్రిని వేలం వేశారు. ఈ వేలంలో భక్తజనం పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని దక్కించుకున్నారు. అనంతరం తుక్కుగూడ సూరం చెరువు, రావిర్యాల చెరువులో నిమజ్జనం చేశారు. నిమజ్జనానికి మున్సిపల్ అధికారులు క్రేన్లు, విద్యుత్ లైట్లు, మంచి నీరు తదితర ఏర్పాట్లు చేశారు. చెరువు కట్ట వద్ద పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. నిమజ్జనం పనులను మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్ పరిశీలించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, మున్సిపల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయదుర్గ దేవాలయంలో..

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ డివిజన్ పంజాల అనిల్‌కుమార్ కాలనీలోని అభయాంజనేయ ఉమామహేశ్వర విజయదుర్గ దేవాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను సోమవారం వేలం వేశారు. ఈ వేలం కార్యక్రమంలో సినీ దర్శకుడు, నిర్మాత ఎస్వీ.కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్ పాల్గొని గణపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. వేలం పాటలో కొలగరి సాయినాథ్ గణపతి లడ్డూను దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇంటూరి అంకిరెడ్డి దంపతులు, కాలనీ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, కృష్ణ, రజిత, విగ్రహ దాత శ్రీకాంత్, రుషిగుప్తా తదితరులు పాల్గొన్నారు.

సాయినగర్‌కాలనీలో..

మీర్‌పేట: జిల్లెలగూడ శ్రీ సాయినగర్‌కాలనీలో నెలకొల్పిన గణనాథుని వద్ద ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో స్థానిక కార్పొరేటర్ రాజేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జంగయ్యయాదవ్, శ్రీనివాస్, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వేలం పాట..

కందుకూరు: మండల పరిధిలో గణనాథుల నిమజ్జనం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద లడ్డూ వేలం నిర్వహించారు. బైరాగిగూడలో శ్రీలక్ష్మీగణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద నిర్వహించిన లడ్డూ వేలంలో రూ.2 లక్షలకు కటికల శ్రీకాంత్ ముదిరాజ్ కైవసం చేసుకున్నారు. కొత్తూర్‌లో నిర్వహించిన ప్రసాదం వేలంలో రూ.66 వేలకు మీగడ సుదర్శన్, రూ.29 వేలకు బొక్క నారాయణరెడ్డి, రూ.26 వేలకు పగిడిపాల యాదగిరి దక్కించుకున్నారు. కందుకూరు చౌరస్తాలో నిర్వహించిన లాటరీలో బేగరికంచెకు చెందిన ఢిల్లీ కృష్ణ బొజ్జ గణపయ్య లడ్డూను సొంతం చేసుకున్నారు.

లడ్డూ అ'ధర'హో

తుక్కుగూడ: మున్సిపాలిటీలో ప్రతిష్ఠించిన బొడ్రాయి గణపతి చేతిలోని లడ్డూను వేలం వేశారు. వేలం పాటలో ఆ మహా ప్రసాదాన్ని రూ.7లక్షల 51 వేలకు కొమ్మిరెడ్డి అంజిరెడ్డి దక్కించుకున్నారు. అదే విధంగా లక్ష్మీనగర్ యూత్ వద్ద ప్రతిష్ఠించిన గణనాథుడి వద్ద చంద్రశేఖర్‌రెడ్డి దంపతులు రూ.1లక్ష 30 వేలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు: బైరాగిగూడలో లడ్డూ దక్కించుకున్న శ్రీకాంత్



కందుకూరు: కొత్తూర్‌లో లడ్డూ కైవసం చేసుకున్న భక్తుడు, పాల్గొన్న నిర్వాహకులు



తుక్కుగూడ: రావిర్యాలలో మహాప్రసాదంతో భక్తులు

సీతారాం ఏచూరికి నివాళి

ఆమనగల్లు: సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి సేవలు మరువలేనివని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో సీతారాం సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం రాజు మాట్లాడుతూ.. విద్యార్థి దశలో సీతారాం ఎస్‌ఎఫ్‌ఐలో చేరి, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా మూడుసార్లు పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ, సీపీఎం, భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు పెంటయ్య, శివశంకర్, నర్సింహ, ముస్తఫా, పాండు, జంగయ్య, ఆశీర్వాదం, పద్మ, సోఫియా పాల్గొన్నారు.

వైద్యులకు సన్మానం

ఆమనగల్లు: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్యులు పరీక్షిత్ నరేందర్, నాగరాజులను లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని సాయిబాబా గుడి వద్ద ఇటీవల అపస్మారక స్థితిలో ఉన్న 15 నెలల చిన్నారికి వైద్యులు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం ఆస్పత్రిలో వైద్యులను లయన్స్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లయన్ జిల్లా చైర్మన్‌లు యాదయ్య, రమేశ్, కార్యదర్శి మహేశ్, పీఆర్‌ఓ పాషా, సభ్యులు బాలకృష్ణ, కొర్వి వెంకటయ్య, కొండల్‌రెడ్డి, హెచ్‌ఈఓ పాల్గొన్నారు.

'రాధాకృష్ణ' ఆధ్వర్యంలో అన్నదానం

కడ్తాల్: వినాయకుడి నిమజ్జన వేడుకలను పురస్కరించుకుని మండల పరిధి న్యామతాపూర్ గ్రామంలో సోమవారం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని, ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్ గుప్తా, మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోపాల్ నాయకులు పాల్గొన్నారు.

ఫిల్టర్‌వాటర్‌తో ఆరోగ్యం పదిలం



భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న నాయకులు

తలకొండపల్లి: శుద్ధిచేసిన తాగునీరు తాగితే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధి పడకల్ గ్రామంలో నీటి శుద్ధి కేంద్రం లేక, స్థానిక ప్రజలు బోరు నీరు తాగుతున్నారన్న విషయాన్ని పలువురు డోకూరి దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన సోమవారం గ్రామంలో నీటి శుద్ధి భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడారు. ప్రజారోగ్యమే లక్ష్యంగా భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జోగు రమేష్, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం యాదవ్, సీనియర్ నేత తిరుపతిరెడ్డి, నరసింహ, పెద్దయ్య, రమేష్, తిరుపతయ్య గౌడ్, రామస్వామి, గౌస్, బషీర్, ఖలీల్, సత్తయ్య, చందూ, కర్ణాకర్, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య లోపానికి పరిష్కారం



నిన్న ఇలా..



నేడు ఇలా (పనులను పర్యవేక్షిస్తున్న కమిషనర్ రవీంద్రసాగర్)

గోతులను పూడ్చించిన పుర కమిషనర్

సాక్షి ఎఫెక్ట్..

ఇబ్రహీంపట్నం: 'పారిశుద్ధ్య లోపం' విద్యార్థులకు శాపం శీర్షికన సోమవారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. కమిషనర్ రవీంద్రసాగర్ పట్నం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, పరిసరాలను పరిశీలించారు. మూడు గంటల పాటు అక్కడే ఉండి.. బడిపక్కన చెత్తాచెదారం, వ్యర్థ జలాలతో నిండిఉన్న గొయ్యిని జేసీబీతో పూడ్చించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్య పరిష్కారానికి కృషి చేసిన 'సాక్షి'కి ఎస్‌ఎఫ్‌ఐ, ఏబీవీపీ, ఉపాధ్యాయ సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

బస్‌స్టేషన్ పనుల పరిశీలన



బస్‌స్టేషన్ విస్తరణ పనులను పరిశీలిస్తున్న మాజీ ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి, ఆర్టీసీ అధికారులు

చేవెళ్ల: మండల కేంద్రంలో జరుగుతున్న బస్‌స్టేషన్ విస్తరణ పనులను మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి ఆర్టీసీ అధికారులతో కలిసి పరిశీలించారు. సోమవారం ఉదయం చేవెళ్లకు వచ్చిన ఆయన.. స్థానిక నాయకులతో కలిసి ప్రయాణ ప్రాంగణ నిర్మాణ పనులను పరిశీలించారు. స్థానిక నాయకులు బస్‌స్టేషన్ అవుట్ పాయింట్‌ను విలేజ్‌రోడ్డులో ఏర్పాటు చేస్తే ఇబ్బందులు ఉంటాయని, దీనిని మార్చాలని మాజీ ఎంపీని కోరారు. అనంతరం ఆయన అధికారులతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్నట్లుగానే ప్రధాన రోడ్డుకు అనుసంధానంగానే బస్‌స్టేషన్ ఇన్, అవుట్ పాయింట్‌లు ఉండేలా చూడాలని సూచించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో కూడా మాట్లాడుతానని చెప్పారు. అనంతరం ఆయన చేవెళ్లలోని రచ్చబండ వినాయక పూజల్లో పాల్గొన్నారు. మరో రెండురోజుల్లో రంజిత్ జన్మదినం ఉండటంతో ఆయన అందుబాటులో ఉండటం లేదని తెలుసుకున్న స్థానిక నాయకులు.. అక్కడే కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు వసంతం, కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి.వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శైలజ, ఆగిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, టేకుపల్లి శ్రీనివాస్, సాయికుమార్‌రెడ్డి, దయాకర్, వెంకట్‌రెడ్డి, తిరుపత్తిరెడ్డి, విఠలయ్య, మాల్లారెడ్డి, అనంత్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి ఉన్నారు.

ప్రధాన చౌరస్తాల్లో భక్తులకు తాగునీరు

ఎల్‌బీనగర్: గణేశ్ నిమజ్జనం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఎల్‌బీనగర్ ప్రధాన చౌరస్తాల్లో జలమండలి ఆధ్వర్యంలో తాగునీటి వసతి కల్పిస్తున్నామని ఎల్‌బీనగర్ జలమండలి జీఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మొత్తం 9 ప్రాంతాల్లో 60 వేల వాటర్ ప్యాకెట్లతో వాటర్ క్యాన్లు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఎల్‌బీనగర్ చౌరస్తా, మన్సూరాబాద్, నాగోలు చెరువులు, సరూర్‌నగర్ మినీట్యాంక్ బండ్, కర్మన్‌ఘాట్ చౌరస్తా, బైరామల్‌గూడ చౌరస్తా, గణేశ్ ఆలయం, హయత్‌నగర్ ఎంఆర్‌ఓ కార్యాలయం, తొర్రూర్ ఎక్స్ రోడ్ల వద్ద ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద తాగునీరు అందించేందుకు జలమండలి సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి

హస్తినాపురం: డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఆమె పర్యటించారు. వేంకటేశ్వరకాలనీలో కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు డ్రైనేజీ సమస్యతో చాలా ఇబ్బందులు పడుతున్నారని, శాశ్వతపరిష్కారానికి చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు దుర్గయ్యగౌడ్, గోదల రఘుమారెడ్డి, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మమత, మల్లేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

యువకుల దాడిలో ముగ్గురికి గాయాలు

మలక్‌పేట: యువకుల దాడిలో ముగ్గురు గాయపడ్డారు. మలక్‌పేట ఎస్‌ఐ సంజీవ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మూసారంబాగ్ డివిజన్ శాలివాహననగర్‌కు చెందిన కాటపల్లి విజయేందర్‌రెడ్డి, భార్య, కూతురు, అల్లుడితో కలిసి ఆదివారం రాత్రి ఆసుపత్రికి వెళ్లి వస్తుండగా.. ఇంటి సమీపంలో వారి కారును వెనుక నుంచి యువకులు కారుతో ఢీకొట్టారు. దీంతో ఇరువర్గాల మధ్య మాటమాట పెరిగి గొడవకు దారి తీసింది. వారించబోయిన విజయేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులపై వారు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో విజయేందర్ రెడ్డి, భార్య నిర్మల, అల్లుడు సాయిపవన్‌రెడ్డి గాయపడగా.. ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స చేయించారు. ఈ ఘటనపై నిర్మల పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ ఫుటేజీ పరిశీలించిన అనంతరం చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ తెలిపారు. దాడికి పాల్పడిన వారిలో ఒకరైన అఖిల్‌ను పోలీసులు గుర్తించి, అదుపులోకి తీసుకుని బ్రీత్ అనలైజర్‌తో పరీక్షించగా మద్యం సేవించినట్లు తేలింది. అఖిల్‌తో పాటు మరో 20 మంది యువకులు ఉన్నట్లు బాధితులు పేర్కొన్నారు.

ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు



ముస్లింలతో కలిసి మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో పాల్గొన్న కేఎల్‌ఆర్

మతసామరస్యాన్ని చాటిచెప్పాలి: కేఎల్‌ఆర్

పహాడీషరీఫ్: మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని జల్‌పల్లి మున్సిపాలిటీలో ముస్లింలు సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. ప్రత్యేక వంటకాలు చేసుకొని బంధుమిత్రులకు తినిపించుకొని అల్లాహ్ స్మరణలో గడిపారు. వినాయక నిమజ్జనం నేపథ్యంలో 19వ తేదీన ర్యాలీలు తీయాలని మతపెద్దల సూచనలతో ఇంటి పట్టునే పండగ చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి జల్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన ముస్లింలతో కలిసి పండగ జరుపుకొన్నారు. పార్టీ మైనార్టీ సెల్ నియోజకవర్గ చైర్మన్ యూసుఫ్ ఖాద్రీ ఆధ్వర్యంలో ముస్లింలందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక మతాల మధ్య చిచ్చుపెట్టి ప్రజలను విడదీస్తోందన్నారు. వారంరోజుల పాటు పలు సేవా కార్యక్రమాలు, పేదలకు పండ్లు, ఆహార పదార్థాలు పంచి ముస్లింలు మానవత్వాన్ని చాటుకుంటున్నారన్నారు. ఒకరి పండగల్లో మరొకరు పాల్గొని మతసామరస్యాన్ని చాటి చెప్పాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పహాడీషరీఫ్: అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న షేక్ అఫ్జల్

జల్‌పల్లిలో..

మిలాద్-ఉన్-నబీ సందర్భంగా సోమవారం జల్‌పల్లి మున్సిపాలిటీలోని వాదే ముస్తఫా బస్తీలో స్థానిక కౌన్సిలర్ షేక్ షమీదా అఫ్జల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా పేదలకు సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా అల్లాహ్ ఆశీస్సులు దక్కుతాయన్న విశ్వాసంతో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సయ్యద్ హుస్సేన్, సాల్హె బావజీర్, షేక్ ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంతో పలువురి జీవితాల్లో వెలుగు



శిబిరాన్ని ప్రారంభిస్తున్న సీఐ ప్రమోద్‌కుమార్

సీఐ ప్రమోద్‌కుమార్

ఆమనగల్లు: ఒకరు నేత్రదానం చేయడం వలన ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించవచ్చని సీఐ ప్రమోద్‌కుమార్ అన్నారు. నేత్రదానంపై ప్రజలు అపోహలు వీడాలని సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి వైద్యుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 63 మందికి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 23 మందిని కంటి ఆపరేషన్ల నిమిత్తం ఎనుగొండలోని రాంరెడ్డి లయన్స్‌కంటి ఆస్పత్రికి తరలించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. లయన్స్‌క్లబ్ అందిస్తున్న సేవలు ఆదర్శంగా ఉన్నాయన్నారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని కలిగి ఉండాలని, తోటివారికి సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆమనగల్లు అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి, కార్యదర్శి మహేశ్, జిల్లా చైర్మన్ రమేశ్, యాదయ్య, లయన్ పీఆర్‌ఓ పాషా, సభ్యులు ఎంగలి బాలకృష్ణ, కొర్వి వెంకటయ్య, కొండల్‌రెడ్డి, వైద్యాధికారి డా.పరీక్షిత్ నరేందర్, వైద్య సిబ్బంది తిరుపతి రెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.